

సమావేశంలో మాట్లాడుతున్న సోషల్ మీడియా ఇన్‌చార్జి వీరేశ్ రావు

## సోషల్ మీడియా బాధ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలి

పరకాల, నవంబర్ 1 : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సోషల్‌మీడియాలో వివరించడంతో పాటు విపక్షాల అసత్య ప్రచారాలను తిపికొట్టడంలో సోషల్ మీడియా బాధ్యులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇంగిలి వీరేశ్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని 4,16వ వార్డులో ఏర్పాటు చేసిన యూత్ నాయకులు, సోషల్‌మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి దూరంగా ఉన్న పరకాలను అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిదేనన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, కమన్యూనిటీ, మహిళా భవనాలను నిర్మించిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. చల్లా ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ పొందే వారికి ఉచితంగా ప్రత్యేక శిక్షణ ఇప్పించారని, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా ప్రత్యేక ప్రణాళికలు చేసశారన్నారు. కాగా, నియోజకరవ్గంలోని యువత కోసం ప్రత్యేకంగా ఆలోచించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపునకు యూత్ నాయకులు, సోషల్ మీడియా బాధ్యులు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుప్పటి సుజయ్ రానా, మేకల ఆశోక్, రత్న రామకృష్ణ, బొజ్జం రాకేశ్, అరుణ్, వీర్ల అజయ్, ఆకర్ష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

సంగెం, నవంబర్ 1 : వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై ఎం భరత్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లైసెన్స్‌లు లేకుండా వాహనం నడిపే వారిని చట్టం ప్రకారం.. శిక్షలు ఉంటాయని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. వాహనాలకు అన్ని రకాల పేపర్లు ఉండాలన్నారు. హెల్మెట్లు లేకుండా వాహనాలు నడిపినట్లయితే శిక్షార్హులు అవుతారన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు.

## ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ

దామెర, నవంబర్ 1 : మండలంలోని ముస్త్యాలపల్లిలో చేపట్టిన ఈజీఎస్ పనుల పై సామాజిక తనిఖీ బృందం సభ్యులు బుధవారం తనిఖీలు చేపట్టి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఫీడర్‌ఛానల్స్, వరదకాలువలు, సీసీ రోడ్లు, మొక్కల పెంపకం వంటి విషయాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు పూర్తి వివరాలన నమోదు చేసుకున్నారు. తనిఖీ బృంద సభ్యులు ప్రతీ ఇంటికి వెళ్లి కూలీలు పనులకు హాజరయ్యారా అంటూ ప్రశ్నించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి అభివృద్ధి పనులు వివరించారు. సమావేశంలో ఈజీఎస్ ఎస్సా ర్పీలు, పంచాయతీ కార్యదర్శి ధర్మారెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

## చలివాగు కాల్వ గండిని పూడ్చివేత



గండిని పూడ్చివేసిన సిబ్బంది

శాయంపేట, నవంబర్1 : మండలంలోని కొప్పుల శివారులో చలివాగు ప్రాజెక్టు పరధాన కాల్వకు పడిన గండిని బుధవారం పూడ్చివేశారు. కొప్పుల గ్రామ సర్పంచ్ గోలి మాధురిమ హేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్‌లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచనలతో యుద్ధప్రాతిపదికన పూడ్చివేత పనులు చేయించారు. కాగా, గ్రామంలోని వందలాది ట్రాక్టర్లలో మొరం తీసుకొచ్చి పూడ్చి వేశారు. ఒకటి రెండు రోజుల్లో కాల్వనీటిని విడుదల చేస్తామని అధికారులు చెప్పారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే చల్లా ప్రచారం షురూ..

నడికూడ, నవంబర్ 1 : పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని గురవారం ప్రారంభిస్తారని పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, గణపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభిస్తారు. వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, చర్లపల్లి గ్రామాల్లో పర్యటించి, ఓట్ల ప్రచారంలో పాల్గొంటారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రచారంలో భాగస్వాములవ్వాలని కోరారు.



గీసుగొండ: సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్



నడికూడ: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి జై కొడుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఇంటింటా ప్రచారంలో నాయకులు, శ్రేణులు

గీసుగొండ, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయంతో మళ్లీ అధికారంలోకి రాబోతున్నదని మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. మండలంలోని ఎలుకుర్తి, గీసుగొండ, బొడ్డు చింతలపల్లి, గ్రామాల్లో బుధవారం గ్రామ యూత్ కమిటీల సమావేశాల్లో అయన మాట్లాడుతూ గత పాలకులు చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేశాడన్నారు. ధర్మారెడ్డి గెలిస్తే గీసుగొండ మండలం మరింతా అభివృద్ధి చెందుతుందన్నారు. గీసుగొండ మండలానికి టెక్సటైల్ పార్కు తెచ్చిన ధర్మారెడ్డి ని మళ్లీ గెలిపించుకుందామన్నారు. పార్కులో లక్షల మందికి ఉధ్యోగ ఉపాధి ఆవకాశాలు లభిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతి ఇంటికి ఏదో రూపకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు పట్టణాలతో పోటి పడి అభివృద్ధి చెందాయని దానికి సీఎం కేసీఆర్ కారణమన్నారు. ప్రజలకు అవినీతి లేని పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను పరకాలలో ధర్మారెడ్డిని గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పూండ్రు జైపాల్ రెడ్డి, దౌడు బాబు. కేదాసి అనిల్, మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, దళిత బంధు కన్వీనర్ కోటా ప్రమోద్, సోషల్ మీడియా కన్వీనర్ లెనిన్, యూత్ నాయకులు రాజేందర్, అభిషేక్, రాజుకుమార్, వేణుగోపాల్, అన్వేస్, చంటి, నాగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో చల్లాని గెలిపించుకుందాం..**

నడికూడ: మండలంలోని రామకృష్ణపు రం, సర్వాపూర్, కౌకొండ, ధర్మారం, నడికూడ గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశాలను మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయం, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ దేన్నారు. పరకాల నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచులు ఊర రవీందర్ రావు, గోల్కొండ ఉమా సదానందం, మేకల రమేశ్, శ్రీలత రవీందర్ బోగి, పెండ్లి రాజు, యూత్ కార్యదర్శి సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, దుప్పటి సుమన్, దురిశెట్టి వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుగొండ : ధర్మారంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

గీసుగొండ : సీఎం కేసీఆర్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివకుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో బుధవారం కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుసు కోసం మనం కష్ట పడి పని చేయాలని సూచించారు. విలీన గ్రామాల అభివృద్ధి ధర్మారెడ్డి చేసిన కృషిని గుర్తు పెట్టుకోవాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ముడోసారి గెలిపిస్తాయన్నారు. కొత్త వారి మాటలు నమ్మి మోసపోవద్దని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మురిగిపోతుందని.. గెలిచేది బీఆర్ఎస్ కాబట్టి ఓటు బీఆర్ఎస్‌కు వేయాలన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు బాబు, రాజు, సందీప్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ, యువకులు

శాయంపేట, నవంబర్ 1 : బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో బుధవారం శాయంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ చింతల భాస్కర్, 20 మంది యువకులు నత్తి పైడి, తట్ల సాయి, ఉప్పు విష్ణు, యూ శ్రీకాంత్, బీ సాయి, వీ దినేశ్, జే అఖిల్, కే రమేశ్, కే లక్ష్మణ్, టీ శశి కుమార్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గండ్ర వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టినవే కాకుండా పెట్టనివి కూడా అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మళ్లీ గెలిపిస్తే కేసీఆర్ సహకారంతో ఊహించని అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న తనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ వంగా ల నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పత్తిపాక సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమౌళి ,ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, జయపాల్ రెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి ,పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ, యువకులతో ఎమ్మెల్యే గండ్ర



మాట్లాడుతున్న ఎస్సై దేవేందర్

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

శాయంపేట, నవంబర్ 1 : సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దేవేందర్ సూచించారు. శాయంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకులంలో సైబర్ క్రైమ్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై దేవేందర్ హాజరై రోడ్డుప్రమాదాలు, డయల్ 100, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలపై వివరించారు. గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలతో యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సమాజంలో పెరుగుతున్న మూఢ నమ్మకాలపై జాగ్రత్త వహించాలన్నారు. హెల్మెట్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ఉన్నారు.